ప్రగతి యువకేంద్రం రైతు ఉత్పత్తిదారుల కేంద్రాన్ని సందర్శిస్తున్న కలెక్టర్ ఆనంద్

రైతు ఉత్పత్తిదారుల సంఘాలకు అవసరమైన సహకారం అందిస్తాం

- జిల్లా కలెక్టర్ ఆనంద్

కోవూరు, నవంబర్ 20 (ఆంధ్రప్రభ) : జిల్లాలో రైతు ఉత్పత్తిదారుల సంఘాలను బలోపేతం చేయడానికి చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ తెలిపారు. బుధవారం కోవూరు మండలంలోని లేగుంటపాడు గ్రామంలో ప్రగతి యువ కేంద్రం రైతు ఉత్పత్తిదారుల కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రైతు ఉత్పత్తిదారుల సంఘాలు మరింత అభివృద్ధి చెందడానికి అవసరమైన సహకారం అందిస్తామన్నారు. రైతు ఉత్పత్తిదారుల సంఘాల ద్వారా పండించిన పంటలను ఎగుమతులు చేయడానికి అవసరమైన మార్కెటింగ్ సౌకర్యాలను కల్పిస్తామన్నారు. ప్రభుత్వం నుండి వచ్చే రాయితీలలో మొదట రైతు ఉత్పత్తిదారుల సంఘాలకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. రైతు ఉత్పత్తిదారుల సంఘాల ద్వారా సేకరించిన పంటలను ఇతర దేశాలకు ఎగుమతి చేసే విధంగా సౌకర్యాలు ఏర్పాటు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా రైతులు తమకు మార్కెటింగ్ సౌకర్యాలు కల్పించాలని కలెక్టర్ ను కోరారు. కార్యక్రమంలో ప్రగతి యువ కేంద్రంలోని సోలార్ కోల్డ్ రూమ్ , సోలార్ డ్రీ హెడ్రేషన్ యూనిట్, కలెక్షన్స్ సెంటర్ లను కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన శాఖాధికారి సుబ్బారెడ్డి, నాబార్డ్ డీడీఎం బాబు, మండల ఉద్యానవన శాఖాధికారి ప్రసన్న, మండల వ్యవసాయ శాఖాధికారి ఇందిరావతి, తహసీల్దార్ నిర్మలానంద బాబు, రైతు ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షుడు గునపాటి ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ..

వ్యక్తి మృతి

నెల్లూరు (క్రైం),నవంబర్ 20 (ఆంధ్రప్రభ) : అనారోగ్యంతో ఓ వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన బుధవారం చోటు చేసుకుంది. నగరంలోని భగత్‌సింగ్ కాలనీలో గత కొన్ని రోజుల క్రితం ఇద్దరు మహిళల మధ్య గొడవ జరిగింది.కోవూరులో ఉన్న ఓ హేచరీలో జరిగిన వివాదం నేపథ్యంలో భగత్‌సింగ్ కాలనీలో గొడవకు దారితీసింది.ఈ క్రమంలో ఇరువర్గాలు కొట్టుకున్నారు. వీరిలో నజీర్ అనే వ్యక్తికి గాయాలైనట్లు సమాచారం. అప్పటి నుంచి ఆయన ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. బుధవారం ఆయన చికిత్స పొందుతూ మృతి చెందాడు. గత అయిదేళ్ల నుంచి మృతుడు టీబీ వ్యాధితో బాధపడుతున్నట్లు, దాంతోనే మృతి చెందినట్లు తెలిసింది. దీనిపై పోలీసులకు ఎలాంటి ఫిర్యాదు అందలేదు.

సహకార వ్యవస్థ.. మరింత బలోపేతం

నెల్లూరు (కలెక్టరేట్), నవంబర్ 20 (ఆంధ్రప్రభ) : ఆర్థిక అసమానతలు లేని వికసిత భారత నిర్మాణంలో సహకార సంఘాల పాత్ర ఎంతో కీలకమని జిల్లా జాయింట్ కలెక్టర్ కె. కార్తీక్ పేర్కొన్నారు. ఈనెల14 నుంచి నిర్వహించు చున్న 71వ అఖిల భారత సహకార వారోత్సవాల ముగింపు కార్యక్రమం బుధవారం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణం లో నిర్వహించారు. తొలుత సహకార వారోత్సవాల ముఖ్యోద్దేశం గురించి జిల్లా సహకార శాఖ అధికారి గురప్ప వివరిం చారు. జిల్లాలో సహకార వారోత్సవాలు విజయవంతంగా జరిగాయని, డిజిటలైజేషన్ ప్రక్రియలో నెల్లూరు జిల్లా రాష్ట్రంలోనే మొదటి ఐదు స్థానాల్లో నిలిచిందన్నారు. ఇందుకు సంపూర్ణ సహకారాలు అందించిన టువంటి జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్‌లకు కృతజ్ఞతలన్నారు. ఈ ముగింపు ఉత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరైన జాయింట్ కలెక్టర్ మాట్లా డుతూ వికేంద్రీకరణ ద్వారా మాత్రమే అభివృద్ధి సాధ్యమ న్నారు. జిల్లాలోని ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘాలను బలోపేతం చేసేందుకు డిజిటలైజేషన్ ప్రక్రియ ఎంతగానో దోహదపడుతుందన్నారు. ఈ కంప్యూటరైజేషన్ ప్రక్రియను విజయవంతంగా నిర్వహిస్తున్న సహకార ఉద్యోగులను అభినందిస్తున్నా మన్నారు. అదే విధంగా పాడి పరిశ్రమ, మత్స్య సంబంధ రంగాల్లో బహుళ ప్రయోజన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలను ఏర్పాటు చేసేందుకు కృషి చేయాలన్నారు. ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘాల్లో పారదర్శకత ఉండదనే అపోహను పారదోలేందుకు ఉద్యోగులు కష్టపడి పని చేయాలన్నారు. జవాబుదారీతనంతో కూడిన సేవలను అందించేందుకు సహకార సంఘాలు మరింత కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా కంప్యూటరైజేషన్ ప్రక్రియ ను విజయవంతంగా పూర్తి చేసిన జిల్లాలోని వివిధ సహకార సంఘాల సీఈవోలకు జాయింట్ కలెక్టర్ జ్ఞాపికలు అందజే శారు.కాగా ఈ సమావేశంలో జిల్లా కేంద్ర సహకార బ్యాంకు సీఈవో శ్రీనివాసరావు, జిల్లా సహకార ఆడిట్ అధికారి తిరుపతయ్య , డివిజనల్ సహకార అధికారి సుధా భారతి, తదితరులు పాల్గొన్నారు.

ప్రకటన

ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయుటనేమనగా శ్రీ లక్ష్మి గణేష్ ఎంటర్ ప్రైజెస్ అనే సంస్థను 2011వ సంవత్సరములో శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా, గూడూరులోని జిల్లా రిజిస్ట్రారు వారి కార్యాలయములో 82/2011 నెంబరుగా రిజిష్టరు చేయడం జరిగినది.ఈ సంస్థలో ప్రస్తుత భాగస్వామి శ్రీ వలసంగారి మల్లిఖార్జున గారు తన వ్యక్తిగత కారణముల వలన తే 12.11.2024 దిన సంస్థ నుండి విరమించుకోవడం జరిగినది. ఈ సందర్భములో మిగిలిన భాగస్వామి శ్రీ గొల్లపోతు సురేష్ గారు నూతన భాగస్వామిగా శ్రీ గొల్లపోతు నందకిషోర్ గారిని చేర్చుకొని ఈ సంస్థ వ్యాపారాన్ని కొనసాగించడానికి నిర్ణయించుకొన్నారు.ఇకపై సంస్థకు సంబంధించిన ఎటువంటి లావాదేవీలైనా ప్రస్తుత భాగస్వాములతో నిర్వహించవలెనని పత్రికా ముఖంగా కోరడమైనది. పైన విరమిం చుకొన్న భాగస్వామితో ఏవదైనా ఏలాంటి లావాదేవీలు జరిపినా, ఈ సంస్థకు ప్రస్తుత భాగస్వాములకు ఏలాంటి సంబంధము లేదని ప త్రికా ముఖముగా తెలియజేయడమైనది.

ఇట్లు
గొల్లపోతు సురేష్, మేనేజింగ్ పార్ట్‌నర్
శ్రీ లక్ష్మి గణేష్ ఎంటర్ ప్రైజెస్, ముత్తుకూరు

ఉపాధి హామీ పనుల్లో అవకతవకలకు పాల్పడితే..

చట్టపరమైన చర్యలు తప్పవు

- ఏపీవో అచ్చయ్య

ఏపీవో అచ్చయ్య

తోటపల్లి గూడూరు, నవంబరు 20 (ఆంధ్రప్రభ) : మండలంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ఫీల్డ్ అసిస్టెంట్లు అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని అడిషనల్ ప్రోగ్రాం ఆఫీసర్ అచ్చయ్య బుధవారం తెలియజేశారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం విధి విధానాలను గురించి వివరించారు. తోటపల్లి గూడూరు మండలంలో మొత్తం 8వేల జాబ్ కార్డులు ఉండగా అందులో 4వేలు అమలులో ఉన్నాయని తెలిపారు. కూలీలకు ఇస్తున్న వేతనం పని సమయాలు నిర్ణీత కొలతలు విషయాలను తెలిపారు. పనిసమయంలో కావలసిన అన్ని సదుపాయాలు అత్యవసర సమయాల్లో మెడికల్ కిట్ అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రమాద బీమా అమలు చేస్తున్నామన్నారు. ఇసుకపాలెం, కోవెరపాలెం, వెంకన్నపాలెం, పోట్లపూడి, చిన్న చెరుకూరు గ్రామాలలో ప్రస్తుతం పనులు లేవన్నా రు. ఉపాధి హామీ క్షేత్ర సహాయకులు నియమ నిబంధనలు అనుసరించి పని చేయాల్సి ఉంటుందని, అలా కాకుండా ఎక్కువమంది కూలీలకు బిల్లులు పెట్టినచో.. తమ దృష్టికి వస్తే వారిపై చట్టప రమైన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. కానీ గ్రామస్తుల సమాచారం ప్రకారం కొన్ని పంచాయితీల్లో ఎక్కువ మందికి మస్టర్ లో హాజరు కనపరుస్తున్నారని, గ్రామస్తుల నుంచి విమర్శలు రావడం జరుగుతుందని ఎప్పటికప్పుడు దీనిపై పర్యవేక్షణ చేస్తున్నామన్నారు.

RBL BANK ఆర్‌బిఎల్ బ్యాంక్ లిమిటెడ్

పరిపాలనా కార్యాలయం: 1వ లేన్, షాపూర్, కొల్హాపూర్-416001
కంట్రోలింగ్ ఆఫీస్: వన్ ఇండియా బుల్స్ సెంటర్, టవర్ 2బి, 6వ అంతస్తు, 841, సేనాపతి బాపత్ మార్గ్, లోయర్ పరేల్ (వెస్ట్), ముంబాయి-400013. నేషనల్ ఆపరేషన్ సెంటర్: టిక్నీప్లెక్స్-1, 9వ అంతస్తు, ఆఫ్. వీర్ సావర్కర్ ఫ్లైఓవర్, గోరెగాంవ్ (వెస్ట్), ముంబాయి-400062. శాఖ కార్యాలయం: ఆర్‌బిఎల్ బ్యాంక్ లిమిటెడ్, 6-3-865,4వ అంతస్తు, మైహోం జూపల్లి, గ్రీన్ పార్క్ హోటల్ఎదురుగా, గ్రీన్ ల్యాండ్స్, అమీర్‌పేట, హైదరాబాద్-500016.

SARFAESI ACT 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద సెక్యూరిటైజేషన్ నోటీసు

ఆర్‌బిఎల్ బ్యాంక్ లిమిటెడ్, దిగువ కాలం నెం.2 లో పేర్కొనబడిన దరఖాస్తుదారు & సహ దరఖాస్తుదారు యొక్క హామీగల రుణదాత అయిన మేము మీ అందరికీ తెలియజేయునది ఏమనగా అసలు మరియు వడ్డీ చెల్లించడంలో / తిరిగి చెల్లించడంలో మీరు విఫలమైన కారణంగా మా ఖాతాలలో మీ ఖాతా నిరర్థక ఖాతాగా వర్గీకరించబడినది. ప్రస్తుతం ఖాతాలో బాకీ చెల్లించవలసింది **ఆర్‌బిఎల్ బ్యాంక్ లిమిటెడ్** కు ఆపై తదుపరి వడ్డీతోపాటు మీరు చెల్లించవలసింది.
అనేకమార్లు మేము కోరినప్పటికీ మీ ఖాతా(లు) బాకీ ఉన్న మొత్తం (లు) లను మీరు చెల్లించలేదు మరియు మీరు మీ యొక్క బాకీలను చెల్లించలేదు. కావున మేము, సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క ఛాప్టర్-III యొక్క సెక్షన్ 13 (2) క్రింద నోటీసు జారీచేస్తూ, నోటీసు తేది నుండి **60 రోజులలోపు** పైన పేర్కొనబడిన మొత్తాలతోపాటు కాంట్రాక్చువల్ రేటు వద్ద తదుపరి వడ్డీ, ఖర్చులు, ఛార్జీలు, మీ బాకీలు పూర్తిగా చెల్లించుటకు ఇతర డబ్బును చెల్లించవలసిందిగా కోరడం జరుగుతున్నది.

క్ర.సం	రుణగ్రహీత పేరు, రుణ మొత్తం మరియు రుణ ఖాతా నెం.	తనఖా ఉంచిన ఆస్తి వివరణ	ఎన్‌పిఎ తేదీ & చెల్లించవలసిన మొత్తం
1	1) శ్రీ మాలకొండయ్య సొంపల్లి డి.నెం. 26-12-1034/2, ఆర్‌టిఓ ఆఫీసు దగ్గర, బివి నగర్, నెల్లూరు, ఆంధ్రప్రదేశ్- 524004 2) శ్రీమతి సొంపల్లి లక్ష్మి డి.నెం. 26-12- 1034/2, ఆర్‌టిఓ ఆఫీసు దగ్గర, బివి నగర్, నెల్లూరు, ఆంధ్రప్రదేశ్- 524004 **రుణ ఖాతా నెం. 809002519080 & 809002985960**	శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, నెల్లూరు సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం, నెల్లూరు బిట్-I, పంచాయతీ పరిధి, సర్వే నెం.లు 93/1, 91/1బి, 91/1ఎ, విస్తీర్ణం ఎ.1.58 సెంట్ల భూమి కలిగి సర్వే నివేదిక ప్రకారం లే అవుట్ ప్లాన్ ప్లాట్స్‌లోకి విభజించబడి మనుమసిద్ధినగర్, నెల్లూరు బిట్-I కొత్తూరు, ప్లాట్ నెం.13 ప్లాన్ ప్రకారం, సర్వే నెం.93/1 విస్తీర్ణం 21 అంకనాలు, 48చ.గ.లు దీనిలో పడమర వైపు విస్తీర్ణం 10 అంకనాల స్థలం, కొలతల ప్రకారం విస్తీర్ణం 12 అంకనాలు లేదా 80.268 చ.మీ.ల ఖాళీ స్థలం. సరిహద్దులు : తూర్పు : ఎక్స్‌క్యూటెంట్ యొక్క స్థలం, దక్షిణం : సొంపల్లి వెంకటేశ్వర్లునకు చెందిన ప్లాట్ నెం.14, పడమర : ప్రస్తుత రోడ్డు, ఉత్తరం : రోడ్డు. ఈ సరిహద్దులలో 12 అంకనాల ఖాళీ స్థలం విస్తీర్ణం, అన్ని ఫిట్టింగ్‌లు మరియు బిగింపులు, అన్ని అనుభోగ హక్కులతో సహా.	ఎన్‌పిఎ తేది 05-09-2024 మొత్తం బాకీ రూ. 25,87,511.76 05.11.2024 నాటికి చెల్లించవలసినబాకీ డిమాండ్ నోటీసు తేది 11-11-2024

ప్రస్తుతం **ఆర్‌బిఎల్ బ్యాంక్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి ఇందుమూలముగా మీ బాకీలను పూర్తిగా చెల్లించుటకు రూల్స్ క్రింద ఏర్పాటు చేయబడిన విధంగా పై డిమాండ్ నోటీసు యొక్క అంశాలను ప్రచురించడం జరుగుచున్నది, దీనిని విఫలమైతే, మేము సదరు చట్టం క్రింద ఇవ్వబడిన ఏదేని లేదా అన్ని హక్కులను ఉపయోగించుట ద్వారా మా పేరున మీచే సృష్టించిన దిగువ సెక్యూరిటీ అమలుకు తదుపరి ఎలాంటి రెఫరెన్స్ లేకుండా అమలు చేయగలము.
చట్టం క్రింద సదరు ఫైనాన్షియల్ యొక్క రుణగ్రహీత మరియు గ్యారంటార్లపై **ఆర్‌బిఎల్ బ్యాంక్** కు లభించు అట్టి హక్కులు మరియు పరిష్కారాలకు భంగం వాటిల్లకుండా ఇట్టి ప్రచురణ చేయబడినదని దయచేసి గమనించగలరు. తదుపరి మీకు తెలియజేయునది ఏమనగా సదరు చట్టం యొక్క సెక్షన్ 13(13) ప్రకారం, మా యొక్క ముందస్తు వ్రాతపూర్వక సమ్మతి లేకుండా మీరు పై హామీగల ఆస్తి యొక్క అమ్మకం, లీజు లేదా ఇతరత్రా పద్ధతుల ద్వారా బదలాయించుటకు లేదా పై సెక్యూరిటీతో లావాదేవీలు చేయుటకు లేదా విక్రయించుట నుండి నిషేధించబడినారు / నిరోధించబడినారు.

ప్రదేశం : నెల్లూరు, తేది: 21-11-2024 | సం/- అధీకృత అధికారి, ఆర్‌బిఎల్ బ్యాంక్ లిమిటెడ్

లక్ష్యాల సాధనకు కృషి చేయండి

ఆత్మకూరు, నవంబర్ 20 (ఆంధ్రప్రభ) : ఉపాధిహామి సిబ్బంది క్షేత్రస్థాయిలో సిబ్బందిని సమీకరించుకుని అన్ని గ్రామ పంచాయతీలలో పనులు చేసి లక్ష్యం పూర్తి చేసేందుకు కృషి చేయాలని ఎంపీడీఓ ఐజాక్ ప్రవీణ్ అన్నారు. ఆత్మకూరు ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం ఉపాధి హామి సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని పంచాయతీలలో పనులు జరిగేలా చూడాలని, కొలతల ప్రకారం పని చేయించి రూ.300 వేతనం పొందే విధంగా ఉపాధి కూలీలకు అవగాహన కల్పించాలన్నారు. మండలానికి 1000 ఇంకుడు గుంతలు మంజూరయ్యాయని, వాటికి సంబంధించిన అంచనాలు త్వరగా పూర్తి చేసి పనులు ప్రారంభించాలన్నారు. మండలానికి మంజూరయిన 80 శాతం ఉపాధి నిధులతో నిర్మించనున్న కాటిల్ షెడ్లను వెంటనే పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ, టీఏ, క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంపీడీవో ఐజాక్ ప్రవీణ్

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

నమోదిత కార్యాలయం : 501, సల్‌కాన్ అరుం, జసోలా జిల్లా సెంటర్, కొత్తఢిల్లీ - 110025
సిఐఎన్ : యు65900డిఎల్2020పిఎల్‌సి366027

వేలం ప్రకటన

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క దిగువ తెల్పిన రుణగ్రహీతలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంక్ వారి నుండి వారిచే పొందిన బంగారంపై రుణం/లు బ్యాంకు వారిచే జారీచేయబడిన వ్యక్తిగత నోటీసులతో సహా వివిధ డిమాండ్లు మరియు నోటీసులు ఇచ్చినప్పటికీ వారిచే సర్దుబాటు చేయబడ లేదు రుణగ్రహీతలందరికీ ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంకు వారితో సెక్యూరిటీగా ఉంచిన బంగారు ఆభరణాలు వేలం వేయుటకు నిర్ణయించబడినది మరియు రుణాలుపొందిన శాఖ ఆవరణలలో తదనుగుణంగా **29.11.2024న మ॥03.00గం॥లకు** వేలం తేదీగా నిర్ణయించబడినది. రుణగ్రహీత లతో సహా అందరు ఖాతాదారులు మరియు యావన్మంది ప్రజలు వేలం యొక్క నియమనిబంధనల ప్రకారం ఈ వేలంలో పాల్గొనగలరు.

శాఖ	ఖాతా నెం.	ఖాతాదారుని పేరు	తండ్రి/ భర్త లేదా భార్య పేరు	చిరునామా	ఖాతా తెరచిన తేది	చెల్లించవలసిన మొత్తం
చెన్నై	104142510640	ఎన్.రూప	తండ్రి నాగపట్ల	14-411, ఫ్లాట్ నెం.జి2, వాసుదేవ అపార్ట్‌మెంట్, మాలవ్యనగర్, ఎస్‌బిఐ బ్యాంక్ ఎదుట, గూడూరు, ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు, ఆంధ్రప్రదేశ్ -524101	18-05-2024	2,07,066.59

వేలం తేది : 29.11.2024న మ॥03.00గం॥లకు

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం నుండి ఏదేని ఖాతాను తొలగించుట లేదా రద్దు చేయుటకు బ్యాంకు వారు హక్కు కలిగి ఉన్నారు.

సం/- అధీకృత అధికారి, శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్